



# వర్షం కురిసిన రాత్రి

సాయంకాలం సమయం. ఆకాశంలో మబ్బులు ముసురుకుంటున్నాయి. సిటీకి దూరంగా ఆ ప్రదేశంలో సూర్యుడు మబ్బుల చాటుకు వెళ్తుండడం స్పష్టంగా కనిపిస్తోంది. చాలా అందంగా వుందా దృశ్యం.

''అనితా! ఇక మేం వెళ్తాం!'' లాలస అంది.

''అబ్బా! ఇంకా టైం నాలుగు గంటలు కూడా కాలేదు. అప్పుడే వెళ్తానంటారేం?'' అంటూ అడ్డు చెప్పింది అనిత.

''అదికాదే. బయట వాతావరణం చూడు ఎలా వుందో. ఇప్పుడు మేం వెళ్లకపోతే వర్షం వస్తే ఇక్కడే చిక్కుబడిపోతాం. చీకటి పడినా రాకపోతే ఇంట్లో కంగారు పడతారు'' అంది స్వప్న.

''అవును మరి. ఎప్పటినుండో చెవులో జోరీగలా మా ఇంటికి రమ్మని నేను రొద పెడుతుంటే ఇన్నాళ్లకి కదిలావు. ఎప్పుడూ రాని ఈ అందాల బొమ్మ హఠాత్తుగా మా ఇంట్లో అడుగుపెట్టేసరికి వానదేవుడికి కూడా పట్టరాని ఆనందం కలిగింది'' అంటూ నవ్వింది. అనితతో పాటు ముగ్గురూ జత కలిపారు.

''అనూ! ప్లీజ్. కబుర్లతో మమ్మల్ని ఆపకే. నువ్వుకూడా మాతో సిటీలో ఉండి వుంటే మనకీ కష్టాలు వుండేవికావు.''

''ఇప్పుడు మా ఇళ్ళకు వెళ్ళాలంటే కనీసం గంటైనా ప్రయాణం చేయాలి'' అంటూ తొందర చేసింది స్వప్న.

అందరూ బయటకి వచ్చారు. బస్టాప్‌దాకా అనిత కూడా ఫ్రెండ్స్‌తో బయలుదేరింది. ఆకాశం చిక్కగా మసి పూసినట్లు నల్లగా మారిపోయింది. పూర్తిగా మేఘావృతమైంది. ఏ క్షణాన్నయినా పెద్ద వర్షం రావడానికి సూచనగా వుంది.

''ఏయ్ స్వప్న! పైన ఆకాశం చూడు ఎంత నల్లగా మూసేసిందో. త్వరగా మనం ఇంటికి వెళ్లకపోతే ఎటు కాకుండా ఉండిపోతాం'' భయపడుతూ అంది జ్యోతి.

''నీకు ఆ భయం అక్కర్లేదే. ఈ టైంకి బస్ వుంది. వర్షం మొదలయ్యేసరికి ఇంట్లో వుంటాం'' ధైర్యం చెబుతూ అంది స్వప్న.

ఇంతలో టపటప రెండు చినుకులు లాలస మీద పడ్డాయి.

''అనితా! నువ్వు ఇంటికి వెళ్లవే. వర్షం వచ్చేలా వుంది. తడిసిపోతావు. బస్టాప్ వచ్చేసిందిగా. ఐదు నిముషాలు వెయిట్ చేస్తే బస్ కూడా వచ్చేస్తుంది'' అంది లాలస.

వెంటనే అనిత వెనుదిరిగి ఇంటికి బయలుదేరింది. సిటీ శివార్లలో కొత్తగా ఏర్పడుతున్న కాలనీ అది. గంటకోసారి బస్

వస్తుంది. అంతే. ఆటోలుకూడా లేవు. అంతా నిర్మానుష్యంగా వుంది.

ముగ్గురూ బస్టాప్‌లో నిలబడి వెయిట్ చేస్తున్నారు. పావు గంట గడిచినా బస్ రాలేదు. చూస్తూ వుండగానే చినుకులుగా మొదలై భారీ వర్షంగా మారిపోయింది. గాలి కూడా ఉధృతంగా వీస్తోంది. చెట్లు గాలికి విపరీతంగా ఊగుతున్నాయి. వీళ్ళు నిలబడిన చోట పెద్ద రావిచెట్టుకు ఆనుకుని తాటాకుల పందిరిని వేసి బస్ షెల్టర్‌గా వేసి వుంది. గాలి ఉధృతానికి పందిరి ఊగసాగింది.

"స్వప్నా! అనిత చెప్పినట్లు ఆగిపోయి వుంటే బాగుండేదే. అనవసరంగా బయలుదేరాం. చూడవే కుంభవృష్టి. ఇటు చూస్తే పందిరి ఊగుతోంది. అటు చూస్తే బస్ రావడం లేదు" భయంగా అంది జ్యోతి.

"బస్ వచ్చేస్తుంది. లేవే. భయపడకు" లోలోపల భయపడుతూనే జ్యోతికి ధైర్యం చెబుతోంది స్వప్న.

అరగంట గడిచింది. గంట దాటింది. బస్ మాత్రం రాలేదు. వర్షం కుంభవృష్టిగా కురుస్తోంది. ఆ వర్షానికి టైమ్ ఆరుగంటలు కూడా కాకుండానే పూర్తిగా చీకటిపడింది. ఆ ప్రాంతంలో వీళ్ళు ముగ్గురు తప్ప ఎవరూలేరు. ఇళ్ళన్నీ కాస్త దూరంగా వున్నాయి. వర్షం పెరుగుతోందికానీ తగ్గే సూచనలు లేవు. చెట్లు గాలికి ఊగుతూ ఏ క్షణాన్నయినా పడిపోతాయేమో అన్నట్లున్నాయి. ముగ్గురూ ఒకరికొకరు దగ్గరగా నిలుచున్నారు. కొంచెం వాన తగ్గినా వెనక్కి తిరిగి అనిత ఇంటికే వెళ్లి తమ ఇళ్లకి ఫోన్లు చేయాలని వాళ్ళ ఆలోచన. కానీ వర్షం వాళ్ళకి సహకరించడంలేదు.

రెండుగంటలకుపైగా వర్షం కురుస్తుండడంవలన చుట్టూ వాన నీరు నదిలా ప్రవహిస్తోంది. దగ్గర్లోని చెరువు పొంగినట్టుంది. ఆ ప్రవాహంలో ఎక్కడి నుండో బరువైన చెక్కదూలాలు కూడా కొట్టుకువచ్చి వీళ్ల కళ్లముందునుండి దూరమయ్యాయి. వీళ్లు నిల్చున్న ప్రాంతం కాస్త ఎత్తుగా వుండడంవలన అక్కడ నీరు నిలువలేదు. పందిరి కింద నిలబడిన స్వప్న పైన తాటాకులున్నా పక్కనుండి జల్లు ఆమెను తడిపేస్తోంది.

"స్వప్నా! ఇలా రావే. ఈ చెట్టుకానుకుని నిలబడదాం. పూర్తిగా తడిసిపోతున్నావు" అంటూ స్వప్నని పక్కకి లాగుతోంది లాలస. వాళ్ళు నిలబడిన ప్రాంతం పూర్తిగా బురదలా వుంది. లాలస లాగడంలోనూ, స్వప్న పక్కకి జరగడంతో స్వప్న ఒక్కసారిగా జారి పక్కనే పల్లంగా వుండి ప్రవహిస్తున్న నీళ్లల్లో పడింది. లాలస, జ్యోతి కంగారుగా "స్వప్నా! చేయందుకో" అంటూ స్వప్న చేతిని అందుకోబోయారు. కానీ స్వప్న వీళ్ల చేతికి అందకుండా ఆ ప్రవాహంలో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతూ వేగంగా కొట్టుకుపోతోంది. స్నేహితురాలు నీటిలో కళ్లెదురుగా కొట్టుకుపోతుంటే చూడలేక ఏడుస్తూ ఎవరైనా రక్షిస్తారేమోనని "హెల్ప్..హెల్ప్" అని అరవసాగారు. కానీ గాలి ఉధృతంలో వీళ్ల కేకలు ఎవరికీ వినబడలేదు. వీళ్ళలా ఏడుస్తూనే వున్నారు. స్వప్న కనుమరుగైంది.

★★★

"రంగన్నా! కాస్త టీ తీసుకురా" అన్నాడు దూరంగా వర్షాన్ని, నీటి ప్రవాహాన్ని చూస్తూ కూర్చున్న విక్రాంత్.

చుట్టూ పచ్చని ప్రకృతిని చూస్తూ ప్రశాంతమైన వాతావర

## మూర్తి

ణంలో నివసించడం అంటే విక్రాంత్‌కి చాలా ఇష్టం. అందుకే పనిమీద సిటీకి వచ్చి ఎన్నో స్టార్ హోటల్స్ ఉన్నా కానీ సిటీకి దూరంగా వున్న ఫ్రెండ్ గెస్ట్‌హౌస్‌లో మకాం వేశాడు.

రంగన్న సెగలు కక్కుతున్న వేడి టీ, దాంతోపాటు బంగాళాదుంప చిప్స్ కూడా తీసుకొచ్చాడు.

విక్రాంత్, రంగన్నవంక నవ్వుతూ చూసి వాటిని అందుకున్నాడు. అతను బయటి వాతావరణాన్ని చూస్తూ పక్కనే నిల్చున్న రంగన్నతో కబుర్లు చెబుతూ టీ సిప్ చేస్తున్నాడు. నీరు నదిలా వేగంగా ప్రవహిస్తోంది. దీక్షగా నీటి ప్రవాహాన్ని చూస్తున్న అతనికి దూరంగా ఎవరిదో చీర నీటిలో తేలియాడుతూ కనిపించింది. అతనలా చూస్తుండగానే ఆ చీర నీటిలో పడివున్న ఓ చెట్టు కొమ్మకి చిక్కుకుని పోవడంతో ఓ వ్యక్తి చేయి ప్రవాహానికి పైకి తేలుతూ మూలుగుతూ కనిపిస్తోంది. చీకటిలో అతనికి అది తన భ్రమ అనే సందేహం కలిగింది. టార్చ్‌వేసి నిర్ధారించుకున్నాడు.

"రంగన్నా! నువ్విక్కడే వుండు. అక్కడ ఎవరో నీటిలో పడివున్నారు. చూసి వస్తాను" అని నీటిలోకి దూకి ఈదుకుంటూ వెళ్లాడు. చెట్టు దగ్గరగా వున్న ఆమెను గట్టిగా పట్టుకుని ప్రవాహాన్ని తట్టుకుంటూ ఈదుకుంటూ గెస్ట్‌హౌస్‌కి చేర్చాడు. నీటిలో తను చూసింది చీరకొంగు కాదు. ఆమె వేసుకున్న చుడీదార్ మీది చున్నీ. ఆమెను కింద పడుకోబెట్టి ప్రథమ చికిత్స మొదలుపెట్టాడు. అతని ప్రయత్నం ఏమాత్రం ఫలించలేదు. ఆమెకి స్పృహ రాలేదు. రంగన్న ఆమె పరిస్థితిని చూసి కంగారుగా-

"బాబుగారూ! అమ్మాయిని లోపలికి తీసుకెళ్దామయ్యా. చలిగాలి ఎక్కువగా వుందయ్యా" అన్నాడు. రంగన్న చెప్పింది నిజమేననిపించి విక్రాంత్ ఆమెను లోపలకు తీసుకెళ్లి తన రూమ్‌లో పడుకోబెట్టాడు. ఆమె శరీరం మొత్తం చల్లగా, మంచుముద్దలా వుంది. 'ఎన్నిగంటలు నీళ్లల్లో వుందో ఏమిటో' అనుకుంటూ ఆమె చేతులు, కాళ్ళు మర్దన చేస్తున్నాడు. ఒకసారి ఆమె నాడి పట్టుకుని చూసాడు. చాలా వీక్‌గా కొట్టుకుంటోంది. వెంటనే బయటకు వచ్చి చూసాడు. వాతావరణం ఇంకా తేలిక పడలేదు. లోపలకు వెళ్లి-

"రంగన్నా! వెంటనే నీళ్ళు బాగా మరిగించి తీసుకురా క్విక్" అని రూమ్‌లోకి

---

## A జోక్స్

### కాలుజారినా...

"ప్రేమికులకు బీచ్ బెటరా? పార్కు బెటరా?"

"బీచే బెటరు!"

"ఎందుకని?"

"పొరపాటున కాలుజారినా ఇబ్బంది వుండదు మరి"

★★★

### మీ ఇళ్లకు వెళ్తా!

"పేకాటలో డబ్బుల్లేకపోయినా ఆడి ఓడిన నిన్ను బట్టలు లేకుండా చేసి వదిల్తే నువ్వేదో అన్నావని నీకో నమస్కారం పెట్టి మరీ నీ బట్టలు నీకిచ్చి పోగొట్టుకున్న డబ్బులు కూడా ఇచ్చేశారంట కదా! ఏం అన్నావేంటి?"

"ఇలాగే ముందస్తుగా మీ ఇళ్లకు వెళ్తా అన్నానంతే"


–తమ్మిశెట్టి భుజంగరావు(పాలకొల్లు)

★★★

---

## చారిత్రాత్మకమైన గడియారం

ప్రతి దేశానికీ ఆ దేశ సంస్కృతీ వైభవాన్ని చాటే కొన్ని చిహ్నాలు, ఆనవాళ్లుంటాయి. శతాబ్దాలు గడిచినా అవి ఆ దేశ గొప్పతనాన్ని వివరిస్తూ వుంటాయి. రష్యాను తీసుకుంటే రష్యా ప్రాచీన చరిత్రనూ, సంస్కృతినీ, వైభవాన్ని చాటే ఎన్నో ప్రదేశాలు, కళాఖండాలు అక్కడ ఉన్నాయి. వీటిలో క్రెమ్లిన్ చౌక్‌ను ప్రముఖంగా పేర్కొనవచ్చును. మాస్కోలోని క్రెమ్లిన్ చౌక్‌లో క్లాక్‌హౌస్ మాస్కో చరిత్రకే ఎంతో ప్రాధాన్యతను సంతరింపజేస్తుంది. రష్యాకు చెందిన అతి ప్రాచీన చరిత్రకు సాక్షంగా ఈ గడియారం నిలిచింది. అతి విశాలమైన ఈ గడియారం నిర్మాణం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ గడియారాన్ని తయారుచేసిన సాంకేతిక



నిపుణుల, శిల్పుల నైపుణ్యాన్ని అంచనా వేయడం కష్టం. ఈ అద్భుత, అద్వితీయ గడియారాన్ని అప్పుడప్పుడూ రిపేర్ చేస్తూ ఎంతో భద్రంగా కాపాడుతున్నారు. రాబోయే తరాలు దీనిద్వారా రష్యా సంస్కృతీ, వైభవాన్ని తెలుసుకోగలగాలని వీరి ఆశయం.

–ఎ.పండరీనాథ్

వెళ్లాడు. ఆమె చలనం లేకుండా పడి వుంది. క్షణాల్లో రంగన్న వేడి నీళ్లు తెచ్చాడు. విక్రాంత్ వెంటనే టవల్ తీసి వేడి నీళ్లలో తడిపి ఆమె నుదుటిపై, వంటిపై తడిబట్టలమీద అద్దుతున్నాడు. ఆమె శరీరం వేడెక్కితే ప్రాణాలు నిలబడతాయి. లేకపోతే ఆ తడిబట్టలకు, బయట చల్లదనానికి ప్రాణం పోవచ్చు. ఆమెని కాపాడడం కష్టం. రంగన్న ఆమె చేతులు, పాదాలు మర్దన చేస్తున్నాడు. వాళ్లు అలా చేస్తుండగానే గడియారం 12 గంటలు కొట్టింది. గంటపై నుండి చేస్తున్న వాళ్ల ప్రయత్నం ఫలించలేదు. ఆమెలో చలనం లేదు సరికదా ఆమె నాడి కొట్టుకోవడం వీక్ అయింది. విక్రాంత్‌కి ఒక్కసారిగా తల తిరిగినట్టయింది.

''ఓగాడ్! ఈమెని రక్షించేదెలా?'' అని తల పట్టుకుని కూర్చున్నాడు.

రంగన్న మళ్లీ వేడినీళ్ళు తేవడానికి వెళ్లాడు. ఆలోచిస్తున్న విక్రాంత్ మైండ్‌లో ఓ ఆలోచన తళుక్కుమంది. కానీ అది ఆచరించడం తప్పేమోనని సందేహిస్తున్నాడు. ఆమె ప్రాణం కాపాడడానికి అలా చేయడం తప్పేమీకాదు. తన హద్దుల్లో ఉంటే చాలు తన మనసును సర్ది చెప్పుకున్నాడు.

అతనికి ఆ సమయంలో అంతకుమించి ఏం చేయాలో తోచలేదు. రంగన్న వేడినీళ్ళు తెచ్చి అక్కడ పెట్టాడు.

''రంగన్నా నువ్వెళ్లి రెస్టు తీసుకో. ఆమెకేమీ కాదులే. నేను చూసుకుంటాను'' అన్నాడు విక్రమ్.

రంగన్న తన రూమ్‌లోకి వెళ్లి పడుకున్నాడని నిర్ధారించుకున్నాక విక్రాంత్ తన రూమ్ తలుపు మూసాడు. ఓ క్షణం తటపటాయించి ఆమె పక్కన కూర్చుని 'సారీ, ఈ క్షణంలో మిమ్మల్ని రక్షించడానికి ఇలాచేయక తప్పట్లేదు' అనుకున్నాడు.

ఆతర్వాత మెల్లమెల్లగా ఆమె వంటిమీదున్న ఒక్కొక్క వస్త్రాన్ని తీసివేస్తున్నాడు. లోపల వేసుకున్న అండర్ గార్మెంట్స్ మాత్రం ఉంచి మిగిలినవన్నీ తీసివేసాడు. అప్పుడు మళ్లీ టవల్ వేడినీళ్లల్లో ముంచి ఆమె శరీరంపై అద్దుతున్నాడు. పావుగంట గడిచినా ఆమె శరీరం మాత్రం వేడెక్కడంలేదు. నాడీ వేగం పెరగలేదు. ఆమె ఒంటిమీద మిగిలిన తడి వస్త్రాల చల్లదనం వేడిని హరించివేస్తోంది. ఇక లాభం లేదనుకుని కళ్ళు మూసుకుని మిగిలినవి కూడా తొలగించివేసాడు. అలాగే కళ్ళు తెరవకుండానే వేడి గుడ్డతో ఆమె శరీరంపై మొత్తం అంతా అద్దుతున్నాడు. కానీ కళ్లు తెరువకుండా అతనికి సాధ్యం కావడంలేదు. కళ్ళు తెరిచి చూసిన అతను ఆమె సౌందర్యానికి ముగ్ధుడై రెప్పవేయడం మరచిపోయాడు. ఒక్కసారిగా అతని గుండె వేగం హెచ్చింది. తను ఇప్పటివరకూ ఏం చేస్తున్నాడో, ఇప్పుడు ఏం చేయాలో అర్థంకాని పిచ్చివాడిలా చూస్తుండిపోయాడు. ఆ స్థితి నుండి తేరుకోవడానికి ఐదు నిముషాలు పట్టింది అతనికి.

'ఆహా! ఎంతటి అద్భుత సౌందర్యరాశి ఈమె. ఏ స్వర్గలోకం నుండో శాపవశాత్తు భూమిపై రాలిపడిన సుమం కాదు కదా! నో..నో! శాపవశాత్తుకాదు, నన్ను అనుగ్రహించి నాకై సాక్షాత్కరించిందేమో? ఛ...ఏమిటలా ఆలోచిస్తున్నాను' అనుకుని ఒకసారి తనలో తానే నవ్వుకున్నాడు. అతికష్టంమీద తనని తాను నిగ్రహించుకున్నాడు.

ఆమె శరీరంపై వేడి గుడ్డతో అద్దుతూ ఆమె శరీరాన్ని వేడెక్కించే ప్రయత్నం చేస్తున్నాడు. రూమ్ తలుపులు మొత్తం మూసే ఉన్నాయి. చలిగాలి లోపలకు ప్రవేశించే అవకాశం లేదు. అతను వేడి గుడ్డతో అద్దడంవలన, రూమ్ వేడెక్కి ఉండడం అన్నీ కలిపి ఆమె శరీరాన్ని వేడెక్కించాయి. నాడీ కొట్టుకోవడం మెల్లమెల్లగా నార్మల్‌కు వస్తోంది. అతను ఆనందంతో 'హమ్మయ్యా!' అనుకుని అక్కడినుండి లేచాడు. సూట్‌కేస్‌తెరిచి తన బట్టలు తీసి ఆమెకి తొడిగాడు. దుప్పటి కప్పి మళ్లీ అరచేతులు, పాదాలు రుద్దుతూ కూర్చున్నాడు.

కొంతసేపటికి ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వేడిగా తగిలాయి. ఒకసారి నవ్వుకుని ''ఎక్కడి నుండి వచ్చావే, నిన్నీ స్థితికి తీసుకురావడానికి నన్నింత కష్టపెట్టావు'' అనుకుని ఆమె ముఖంలోకి తదేకంగా చూస్తూ ''యూ ఆర్ సో క్యూట్'' అంటూ నుదుటిపై ముద్దు పెట్టుకున్నాడు. టైమ్ ఒకటిన్నర చూపిస్తోంది. ఆమెచేయి పట్టుకుని చూసాడు. నిప్పు సెగలా తగిలింది. నీటిలో నానినందుకు బాగా ఫీవర్ తగిలినట్టుంది అనుకుని దుప్పటి సరిచేసి హాల్లోకి వెళ్లి రిలాక్స్‌డ్‌గా కూర్చున్నాడు.

అతని మనసులో ఆమె రూపం ప్రతిష్టించుకుపోయింది. ఆమె గురించిన ఆలోచనలతో నిండిపోయింది. ఇంతవరకూ ఇంత అందమైన అమ్మాయిని ఎక్కడా చూడలేదు. ఈరోజువరకూ ఏ అమ్మాయిని చూసినా ఎలాంటి ఫీలింగ్స్ కలగలేదు. కానీ ఇప్పుడేమిటి ఆమె ఆలోచన తప్ప మరే ఆలోచనలేదు. నేనెంత అదృష్టవంతుడిని ఇంతటి అందాలరాశిని రక్షించే భాగ్యం కలిగింది.


ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు. అప్పుడు టైమ్ ఐదుగంటలు కావస్తోంది.

★★★

ఉలికిపాటుగా మెలకువ వచ్చింది ఆమెకు. కళ్లు తెరిచి చుట్టూ చూసి తనెక్కడుందో అర్థం కాలేదు. 'ఈ ఇల్లు ఎవరిదో, ఇక్కడికెలా వచ్చానో' అనుకుని తనని చూసుకుంది. ఎవరివో ప్యాంటు, షర్టు తొడిగి ఉన్నాయి. చాలా లూజ్‌గా ఉన్నాయి. లేవడానికి ప్రయత్నించి లేవలేక పడిపోయింది.

చాలా నీరసంగా వుంది. వళ్ళు కాలిపోతోంది. ఎవరూ కనబడరేం? ఇంకా తెల్లవారలేదేమో పడుకుని ఉంటారు.

## అద్భుత వన మూలిక 'జటామాంసీ'



'జటామాంసీ' సుఖనిద్రను ప్రసాదించడంలో, గుండెకు మంచి శక్తిని వ్వటంలో అద్భుతంగా పనిచేసే ఒక వన మూలిక. ఆయుర్వేదంలో దీనిని ప్రాచీనకాలం నుండి ఉపయోగిస్తున్నారు. హిమాలయ పర్వత ప్రాంతాలలో ఈ వన మూలిక అధికంగా ఉత్పన్నమవుతుంది. పశ్చిమ బెంగాల్‌లోని గంగాతీర ప్రాంతాల్లో కూడా లభిస్తుంది.

ఈ వనమూలికను సంస్కృతంలో 'జటామాంసీ', 'బూత్ జటా' మరియు 'తపస్వీ' అని అంటారు. ఇది ఎప్పుడూ లభించే వనమూలిక. జటామాంసీ వేర్లు లావుగా వుండి, బూడిదరంగులో వుంటాయి. ఇవి చిన్న చిన్న వెంట్రుకల రూపంలో వుండి వీటి నుండి సువాసన వస్తూంటుంది.

యూరప్‌లో అన్నింటికన్నా ఎంతో ప్రాచీన గ్రంథమైన 'హిప్పోక్రెట్' అనే ఔషధగ్రంథంలో కూడా ఈ 'జటామాంసీ' గూర్చి వ్రాయబడింది. ఈ వనమూలిక గురించి మొదటగా 'సర్పగంధా' గ్రంథం ద్వారా ప్రజలకు తెలిసింది. 'బాబర్' చే స్వయంగా లిఖించబడిన వ్రాత గ్రంథాలలో కూడా 'జటామాంసీ' ప్రస్తావన ఉన్నట్లు చెబుతారు.

ఆయుర్వేద వైద్యం ప్రకారం 'జటామాంసీ' గట్టిదనం కల్గి రుచిలో తియ్యగా వుండి వ్యాధి నిరోధకారిగా పనిచేస్తుంది. శరీర నొప్పుల్ని, రక్తపోటుని నియంత్రిస్తుంది. శరీరవేడిని తగ్గిస్తుంది. కుష్ఠు, రక్తంలో విష ప్రభావాన్ని నశింపజేస్తుంది. శరీరంపై లేపనంగా ఉపయోగించినట్టయితే చర్మానికి మంచి కాంతినిస్తుంది. చర్మరోగాల్ని అరికడుతుంది. జ్వరం బారి నుండి కాపాడుతుంది.

మూడు లేదా నాలుగు ముక్కల 'జటామాంసీ' వేర్లను తీసుకొని ఒక గ్లాసు నీటితో ఏదైనా మట్టి పాత్రలో వేసి నీరు సగం వరకు ఇంకునట్లు వడకాచి కషాయాన్ని తయారుచేసి తేనెతో పాటు సేవిస్తే కళ్ళు తిరగడం, అధికశ్రమవల్ల నిద్ర పట్టని వ్యాధికి, నీరసానికి మంచి ఔషధంగా పనిచేస్తుంది. జటామాంసీ చూర్ణం రూపంలో ఒకటి లేదా రెండు చెంచాలు తేనెతో పాటు సేవించవచ్చు.

'జటామాంసీ' వల్ల మతి స్థిమితం లేని రోగాలపై మంచి ఫలితం వుంటుంది. దీని సేవనం వల్ల మెదడును చల్లబడుతుంది. బట్టతలను దూరం చేసి వెంట్రుకల పెరుగుదలకు దోహదపడుతుంది. మంచి నిద్రను కలిగిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడ్డంలో అద్భుతంగా పనిచేస్తుంది ఈ జటామాంసీ.

-కృష్ణశ్రీ

ఎవరో పుణ్యాత్ములు దేవుడిలా వచ్చి నీటిలో కొట్టుకుపోతున్న నన్ను రక్షించారు'' అలా ఆలోచిస్తూ కళ్ళు మూసుకుంది.

★★★

తెల్లవారగానే లేచిన రంగన్న హాల్లోకి వచ్చి కుర్చీలో నిద్రపోతున్న విక్రాంత్‌ని చూసి లేచాడు.

''బాబుగారూ! ఆ అమ్మాయిగారికి ఎట్టా వుందయ్యా?'' అడిగాడు ఆత్రంగా.

''బాగానే ఉంది రంగన్నా. చూద్దాం రా'' అంటూ రూమ్‌వైపు దారితీసాడు.

అలికిడికి ఆమె కళ్ళు తెరిచింది.

''హాయ్! గుడ్‌మార్నింగ్'' నవ్వుతూ విష్ చేశాడు విక్రాంత్. బదులుగా నవ్విందామె.

ఒకసారి పరిశీలనగా చూసి ''ఇతనేనా తనని రక్షించిన అప్పుడు'' అనుకుంది.

విక్రాంత్ ఆమె మంచం పక్కకి కుర్చీ వేసుకున్నాడు.

''నా పేరు విక్రాంత్. మరి మీ పేరు తెలుసుకోవచ్చా?'' ఆప్యాయంగా అడిగాడు.

''నా పేరు స్వప్న. నేను ఫ్రెండ్స్‌తో కలసి ఓ ఫ్రెండ్ ఇంటి వద్దనుండి వస్తుండగా ఇలా జరిగింది'' చెప్పింది. ఆమె గొంతు చాలా నీరసంగా వుంది.

''ఓకె. మీరు రెస్ట్ తీసుకోండి, నేను మీ డ్రెస్ రెడీచేసి తెస్తాను'' అని లేవబోతూండగా రంగన్న వేడి వేడి టీ తీసుకు వచ్చాడు. ఆమెకు ఓ కప్ అందించాడు. స్వప్న లేచి కూర్చోబోతూ తూలిపడబోయింది. అతను వెంటనే ఆమెను పట్టుకున్నాడు. ఓ చేతిలో ఆమె వుండగా, మరో చేతిలోని కప్‌ను ప్రక్కనే వున్న టీపాయ్ మీద పెట్టి, ఆమెను కూర్చోబెట్టి టీ అందించాడు. తనూ ఓ కప్ తీసుకున్నాడు.

టీ త్రాగేసరికి ఆమెకు కాస్త శక్తి వచ్చింది. తల వంచుకుని కూర్చుని వుంది. విక్రాంత్ ఆమె వంక ఓసారి చూసి, తన చూపు బలవంతంగా పక్కకు తిప్పుకుని–

''సారీ, నైట్ మీ డ్రెస్ మార్చక తప్పలేదు, చూస్తూ చూస్తూ మీ ప్రాణం తీయలేక'' అన్నాడు.

ఆమె నుండి రెస్పాన్స్ రాకపోయేసరికి వెంటనే ఆమె వంక చూసాడు.

''చాలా థాంక్స్. ఇందులో మీరు సారీ చెప్పవలసిన అవసరం లేదు'' పూర్తిగా తల పైకెత్తి చూడలేక తల వంచుకునే అంది.

★★★

విక్రాంత్ తెచ్చిచ్చిన తన డ్రెస్ వేసుకుని బయటికి వచ్చింది స్వప్న. ఇద్దరికీ రంగన్న వేడి వేడి టీ తీసుకువచ్చాడు. మళ్లీ టీ త్రాగేసరికి మరికొంత శక్తి వచ్చిందామెకు.


''మీ అడ్రస్ చెప్పండి... మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను'' ఒకింత బాధగా అన్నాడు విక్రాంత్.

''వద్దు... మీకెందుకులెండి శ్రమ?'' కంగారును అణుచుకుంటూ అంది.

ఆమె ఎందుకు కంగారు పడుతుందో అతనికి అర్థమైంది.

''జరిగింది ఇంట్లో తెలియడం మీకు ఇష్టంలేదు అవునా'' అన్నాడు. స్వప్న బదులివ్వలేదు.

''ఇలా జరిగిందని తెలిస్తే ఎవరి తల్లిదండ్రులైనా సహించలేరు ఆ విషయం నాకూ తెలుసు. అందుకే ఈ విషయం ఎవరికీ చెప్పొద్దు'' ఆమె మౌనాన్ని చూసి అతనే మరలా అన్నాడు.




చటుక్కున తలెత్తిందామె. అతని నుండి ఆ మాటలు ఊహించలేదు.

''నిజంగా ఎంత మంచివాడు ఇతను. ఒక అమ్మాయిని నగ్నంగా చూసి కూడా నిగ్రహించుకున్నాడు. చెప్పకుండానే అర్థం చేసుకుని ఇలా మాట్లాడుతున్నాడు. హేట్సాఫ్ ఇతనికి'' అనుకుంటూ విక్రాంత్ వంక చూస్తూ వుండిపోయింది.

ఆమెను గట్టిగా పిలిచి ''హలో మేడమ్ ఏంటి ఆలోచిస్తున్నారు. నేనేమైనా తప్పుగా మాట్లాడనా?'' అన్నాడు.

''సమయానికి వచ్చి రక్షించారు. మీరు నాకు దైవం కన్నా ఎక్కువ. ఎన్ని జన్మలకైనా మీకు ఋణపడి వుంటాను'' ఆరాధనగా అంది.

''నా విజిటింగ్ కార్డు ఇదిగో. ఓ ఫ్రెండ్‌గా భావించి నాకెప్పుడైనా లెటర్ వ్రాయవచ్చు. మీ ఫ్రెండ్స్ ఎక్కడ వున్నారో చెప్పండి. నేను అక్కడవరకైనా డ్రాప్ చేస్తాను...మీరు వెళ్లాక డాక్టర్‌కు చూపించుకోండి. తగ్గాక ఓ లెటర్ రాయండి చాలు...నేను గుర్తుంటే'' బలవంతంగా నవ్వు పులుముకుంటూ అన్నాడు.

''చెప్పానుగా మిమ్మల్ని జన్మజన్మలకీ మర్చిపోలేను'' అంది అతనివంక దిగులుగా చూస్తూ.

ఇద్దరూ అతని కారులో ఆమె ఫ్రెండ్స్ కోసం బయలుదేరారు.

★★★

అనిత రాత్రికి రాత్రే తండ్రితో టార్చ్ పట్టుకుని ఫ్రెండ్స్‌ను వెతుక్కుంటూ వచ్చింది. ఫ్రెండ్స్ ద్వారా స్వప్న విషయం తెలుసుకుని చాలా బాధపడుతూ లాలసనీ, జ్యోతినీ ఇంటికి తీసుకెళ్లింది. మరునాడు ఉదయం క్షేమంగా ఇంటికి వచ్చిన స్వప్నను చూసి ఆశ్చర్యంతో, ఆప్యాయంగా చుట్టేసారు ముగ్గురూ. స్వప్న తనను ఎవరో పుణ్యాత్ములు రక్షించారని చెప్పి, తెల్లవారగానే బయలుదేరానని చెప్పింది. విక్రాంత్ విషయం కానీ, రాత్రి జరిగినవి కానీ వాళ్లెవరకూ చెప్పలేదు. ఆమె మదిలో ఆ విషయం ఓ మరపురాని జ్ఞాపకం.

★★★

కొన్నాళ్ల తర్వాత...

విక్రాంత్ ఇచ్చిన అడ్రస్‌కి లెటర్ రాసింది. రిప్లయ్ రాకుండానే మరొకటి రాసింది, ఒక్కసారి మాట్లాడాలి తమ వూరు రమ్మని. విక్రాంత్ వివరాలేమీ తెలియకుండానే తను ఆశలు పెంచుకుందా? ఎంత ప్రయత్నించినా అతడ్ని మర్చిపోలేకపోతోంది. తన మనసు తనకే అర్థంకాక ఆలోచనల్లో కొట్టుకుపోతుండగా...

స్వప్న ఇంట్లో హడావుడిగా వుంది. ఆరోజు స్వప్నకి పెళ్లిచూపులు. ఆమెకి మాత్రం ఈ పెళ్లి చూపులు ఇష్టంలేదు. ఈలోగా పెళ్లిచూపులకి ఇంట్లోవాళ్లంతా బలవంతంగా ఒప్పించారు.

ఇంతలో పెళ్లివారు వచ్చారు. సాదరంగా ఆహ్వానించి మర్యాదలు చేసారు. మర్యాదలు పూర్తయ్యాక స్వప్నను తీసుకువచ్చి వాళ్లముందు కూర్చోబెట్టారు. ఆమె తల వంచుకుని కూర్చుని వుంది.

''తలెత్తి అబ్బాయిని చూడమ్మా'' అన్నారు పెళ్లికొడుకు తండ్రి.

ఆమె మాత్రం తలెత్తలేదు. ఆ తరువాత వాళ్ళు ఏమనుకున్నారో–

''అబ్బాయి అమ్మాయి ఏమైనా మాట్లాడుకుంటారు. వాళ్లిద్దర్నీ వదిలేసి మనం ఆ గదిలో మాట్లాడుకుందాం రండి'' అని పెళ్లికొడుకు తండ్రి వాళ్లందరినీ వేరే గదిలోకి తీసుకువెళ్లారు.

వాళ్ళంతా వెళ్లాక కూడా ఆమె తల వంచుకునే కూర్చుంది.

''నేనెలా ఉన్నానో చూడకుండానే పెళ్లి చేసుకుంటావా?'' అన్నాడు పెళ్లికొడుకు.

స్వప్న తనకి బాగా పరిచయమున్న గొంతులా వినిపించి చటుక్కున తలెత్తి చూసింది. ఎదురుగా తన విక్రాంత్. ఇది కలో నిజమో అర్థం కాలేదు. తనని తానే నమ్మలేకపోయింది. ఆశ్చర్యంతో బొమ్మలా చూస్తుండిపోయింది. విక్రాంత్ ఆమె ముందు చిటికేసి–

''హలో! ఏమిటి మేడమ్ నన్ను చేసుకోవాలా వద్దా అని ఆలోచిస్తున్నారా?'' అన్నాడు కొంటెగా చూస్తూ. ఒకసారి అతనివంక కోపంగా చూసి వెళ్లిపోబోయిందామె.

ఆమె చేయి పట్టుకుని లాగాడతను. ఒక్క కుదుపులో అతని వళ్లో పడిందామె.

''ఏంటి నన్ను వంటరిగా వదిలేసి వెళ్లిపోతున్నావు?'' సూటిగా ఆమె కళ్లలోకి చూస్తూ అడిగాడు.

''మరి మీరు నన్ను ఇంతకుముందు ఎప్పుడు చూడనట్లుగా మాట్లాడుతుంటే కోపం రాదా. నా ఉత్తరాలకి జవాబెందుకు రాయలేదు?''

''జవాబు ఇదే. నేనే వచ్చేసాగా'' చిలిపిగా అన్నాడు.

''నేనసలు ఊహించలేదు మనం ఇలా కలుస్తామని'' ఆరాధనగా అందామె.

''ఈ దేవకన్యను వదులుకుంటే నా అదృష్టాన్ని చేజార్చుకున్నట్టే. నా మనసు ఆ రోజే నీ వశమైపోయింది. ప్రతిక్షణం నీ కోసమే తపించిపోయేవాడిని. నువ్వు రాసిన లెటర్స్‌లో నేనంటే నీకు ఇష్టమని తెలిసింది. ఇక గ్రీన్ సిగ్నల్ దొరికినట్లేకదా. మనసుంటే మార్గాలు అనేకం. వెంటనే మార్గం వెతుక్కుంటూ ఇదిగో ఇలా నా దేవత దగ్గరకి చేరాను'' ఆమెను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు విక్రాంత్.

సంతోషంగా అతని గుండెలపై ఒదిగిపోయింది స్వప్న.

★